మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# శరవేగంగా మెట్రో డిపిఆర్

- సిద్ధమవుతున్న రెండో దశ ట్రాఫిక్ సర్వేలు
- మెట్రో రైలు ఎండి ఎన్‌విఎస్ రెడ్డి



మన తెలంగాణ/హైదరాబాద్: హైదరాబాద్‌లోని మెట్రో రెండోదశ విస్తరణ ప్రతిపాదనలకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపినట్లు మెట్రో రైలు ఎండి ఎన్‌విఎస్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా ఫేజ్ 2 కారిడార్ కోసం వేగంగా ట్రాఫిక్ సర్వేలు, డిపిఆర్‌ల తయారీ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రాజధానిలో పెట్టుబడులను ఆకర్షించేందుకు మెట్రో సేవలు దోహదం పడతాయని ఎండి పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి శంషాబాద్ విమానాశ్రయాన్ని కలుపుతూ 70 కిలోమీటర్ల మేర రెండో దశలో మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్రో రైలు భవన్లో ఉద్యోగులు, సిబ్బంది సమక్షంలో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మెట్రోరైలు ప్రగతి గురించి వివరించారు. ఫేజ్ 2లో చేపట్టబోయే మెట్రో సేవలు రాజధానిలోని అన్ని వర్గాలకు అందుతాయని, అలాగే ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అవి ఆకర్షణీయం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

Date: 27/01/2024, Edition: Hyderabad Main, Page: 1
Source : https://epaper.manatelangana.news/